www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 29 | అక్టోబర్ | 2025 పేజీలు : 8

## భయపెడుతున్న మొంథా తుఫాన్



**-అప్రమత్తమైన అధికార యంత్రాంగం**

**ప్రజాపక్షం/ఖమ్మం :** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలను భయపెడుతుంది. మంగళవారం రాత్రికి ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ, మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖాధికారులు తెలిపారు. ఇప్పటికే అడపా దడపా చినుకులు చిరుజల్లులు పడుతున్నాయి. మంగళవారం ఉదయం నుంచే బలమైన గాలులు వీస్తున్నాయి. భారీ వర్షాలు

మిగతా 2లో..

# రైతును ముంచిన అతివృష్టి..!



**-మెట్ట పంటలు వర్షార్పణం.. వరికి తప్పని ఇబ్బంది**
**-మరింత సంక్షోభంలోకి సాగు**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** వ్యవసాయ రంగాన్ని ప్రకృతి పగబట్టినట్లుగా ఉంది. ఏదో ఒక రూపంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తూనే ఉంది. అతివృష్టి లేదంటే అనావృష్టి పంటల దిగుబడిపై ప్రభావం చూపుతుండగా ఈ ఏడాది అతివృష్టి రైతాంగాన్ని కోలుకోలేని విధంగా నష్టపరిచింది. ఈ ఏడాది ప్రారంభం నుండి వర్షం వెంటాడుతూనే ఉంది. అతి వృష్టి కారణంగా పత్తి ఎదుగు బొదుగు లేకుండా పోగా సగానికి పైగా పల్లపు భూముల్లో గడ్డి పెరిగి రైతులు వదిలేశారు. ఇప్పటికే ఆ భూముల్లో రైతులు ఏ పంట వేయలేని స్థితి. మిగిలిన భూముల్లో నానా ఇబ్బందులు పడి సాకితే కాత, పూత సమయంలో ఎడ తెరిపి లేని వర్షాల కారణంగా కాయలు నల్ల బారి పోయాయి. ఎకరాకు క్వింటా నుంచి మూడు క్వింటాళ్ల వరకు దిగుబడి రావడం లేదు. పండిన పంట

మిగతా 2లో..

## అంతరాయం లేని విద్యుత్ సరఫరా





**మధిరలో భూ గర్భ విద్యుత్ లైన్లు**
**- పలు విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన భట్టి**

**ప్రజాపక్షం/మధిర :** భారీ వర్షాలు, తుఫాన్ సమయంలో కూడా మధిర పట్టణంలో ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించటమే లక్ష్యంగా భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణం చేపట్టనున్నట్లు డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం మధిర పట్టణంలో పర్యటించిన ఆయన రూ.27.76 కోట్ల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మడుపల్లిలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, రాయపట్నం గ్రామంలో 33/11 కెవి నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం భట్టి మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ 2047లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్‌శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకుని ప్రభుత్వం సీరియస్‌గా పనిచేస్తుందని తెలిపారు. మధిర పట్టణ ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని లక్ష్యంతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మధిర పట్టణ పరిధిలో ముందస్తుగా రూ.27.76కోట్లు ఖర్చు చేస్తూ

మిగతా 2లో..

## నాయీ బ్రాహ్మణ సంక్షేమ భవన నిర్మాణానికి కృషి చేస్తా

- కార్పోరేట్ శక్తుల నుండి కులవృత్తులను కాపాడుకోవాలి
- ఎంఎల్‌ఏ కూనంనేని
- ఉత్సాహంగా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా మహాసభ

2లో



## గైర్హాజరుపై ఎంపి సీరియస్




**-సమావేశం నుంచి బయటకు వెళ్లిన ఎంపి రామసహాయం**
**-హాజరు కాని కలెక్టర్, శాసన సభ్యులు**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** సౌమ్యుడిగా కనిపించే ఖమ్మం ఎంపికి కూడా కోపం వచ్చింది. అధికార యంత్రాంగంతో పాటు ప్రజాప్రతినిధులు కూడా హాజరు కాకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతటితో

మిగతా 2లో..

# రైతును ముంచిన అతివృష్టి..!

(మొదటిపేజీ తరువాయి)

అమ్ముకోవడం మరింత ఇబ్బందిగా మారింది. కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోళ్లు ప్రారంభించిన రైతులు మాత్రం సిసిఐకి అమ్ముకునే పరిస్థితి లేదు. యాప్ పేరుతో రకరకాల నిబంధనలను విధించడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులకే విక్రయిస్తున్నారు. అతివృష్టి పత్తి రైతును కోలుకోలేని దెబ్బతీయగా అపరాలైన పెసలు, మినుములు పూర్తిగా దెబ్బతిన్నాయి. భారీ వర్షాల కారణంగా అపరాల పంటలకు సంబంధించి పెట్టుబడుల సంగతి పక్కన పెడితే విత్తనం కూడా రాలేదు. మెట్ట పంటల పరిస్థితి ఇలా ఉంటే మొంథా తుఫాన్ వరి రైతులను ముంచే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం నుండి వెంటాడుతున్న వర్షం వరి కోతకు వచ్చిన వర్షం వీడటం లేదు. చాలా ప్రాంతాల్లో వరి కోతకు సిద్ధమైంది. ఈదురు గాలులకు వరి నేలకు ఒరిగింది. ఎత్తుకు పెరిగిన వరి చేలు గాలికి కదిలి వడ్లు రాలి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా ప్రకృతి ఈ ఏడాది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరుసగా అతివృష్టితోనూ, అనావృష్టితోనూ పంటలు దెబ్బతింటూనే ఉన్నాయి. పాలకుల నుంచి సాగు రంగానికి అంతగా ప్రోత్సాహం లేకపోవడం, ప్రకృతి సహకరించకపోవడం, వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో వ్యవసాయ రంగం రోజురోజుకు సంక్షోభంలోకి కూరుకుపోతుంది. రైతాంగం అప్పుల ఊబిలోకి కూరుకుపోయి సాగు అంటే భయపడే పరిస్థితి దాపురించింది. ఏ పంట పండుతుందో ఏ పంటకు గిట్టుబాటు ధర లభిస్తుందో, వాతావరణం దేనికి అనుకూలంగా ఉంటుందో తెలియని స్థితి. గడిచిన దశాబ్ద కాలంలో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు విపరీతంగా పెరగడంతో పాటు డీజిల్, ట్రాక్టర్ ఇతర వ్యవసాయ యంత్రాల విడిభాగాల ధరలు పెరగడం కూడా పెట్టుబడుల పెరుగుదలకు కారణమైంది. పెట్టుబడుల ఆధారంగా వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరను నిర్ణయించాలన్న రైతాంగ డిమాండ్ నెరవేరడం లేదు. పాలకులు ఎవరైనా రైతే రాజు రైతే దేశానికి వెన్నుముఖ అంటున్నారు తప్ప రైతాంగ సమస్యల పరిష్కారానికి, వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కనీస కృషి చేయడం లేదు. మోడీ పాలనలో సాగు రంగాన్ని సైతం కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర జరుగుతుంది. ఇప్పటికే వందల ఎకరాలతో భూ కమతాలు ఏర్పడి పల్లెలపై పట్టుకోసం సంపన్న వర్గాలు ప్రయత్నిస్తున్నాయి. వ్యవసాయంతో వస్తున్న వరుస నష్టాల కారణంగా వ్యవసాయ రంగం నుంచి వైదొలిగి ప్రత్యామ్నాయ మార్గాల వైపు వెళ్తున్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో యువ రైతులు కనిపించడం లేదు. నూటికి యాభై శాతం మందికి పైగా ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతే దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నిరుద్యోగ సమస్యకు కారణమవుతుంది. సాగు పరిరక్షణకు సంబంధించి సత్వర చర్యలు చేపట్టకపోతే దేశ భవిష్యత్తే ఇబ్బంది కరంగా మారుతుంది.

# భయపెడుతున్న మొంథా తుఫాన్

(మొదటిపేజీ తరువాయి)

కురిసే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే అతివృష్టితో నష్టపోయిన రైతాంగానికి ఇప్పుడు తుఫాన్ రాక మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారైంది. ఇప్పటికే పత్తి పై రైతులు ఆశలు వదులు కోగా ఇప్పుడు వరి సాగు చేసిన రైతులు కూడా నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో కోతకు వచ్చిన భూములు నేలవాలి గింజలు రాలిపోతున్నాయి. మెట్ట పంటలు ఇప్పటికే నష్టపోగా తుఫాన్‌తో ఉద్యానవన పంటలు కూడా దెబ్బతినే అవకాశం ఉంది. తుఫాన్ హెచ్చరికలను పరిగణలోకి తీసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు. పంటల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు.

# నాయీ బ్రాహ్మణ సంక్షేమ భవన నిర్మాణానికి కృషి చేస్తా

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** నాయి బ్రాహ్మణ సంక్షేమ భవన నిర్మాణం కోసం కృషి చేయనున్నట్లు ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో శేషగిరి భవన్‌లో నాయిబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా మహాసభ ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ఎంఎల్ఎం అభివృద్ధి నిధుల్లో నుండి రూ.25 లక్షలు నాయిబ్రాహ్మణ సేవా సంఘం భవనం కోసం కేటాయించినట్లు చెప్పారు. తరతరాలుగా చేతి వృత్తులను నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారి బ్రతుకలపై కార్పోరేట్ కత్తి నాట్యం చేస్తుందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా మాట్లాడుతూ కార్పోరేట్ కంపెనీలు చేతి వృత్తుల్లోనికి ప్రవేశించి వివరీతమైన హంగులతో మార్కెట్లోకి వచ్చి వ్యవస్థను చిన్నాబిన్నం చేస్తున్నాయని మండిపడ్డారు. దీంతో సామాన్య వృత్తిదారుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. అదాని, అంబానీ వంటి బడా వ్యాపార వేత్తలు మంగళి వృత్తిని హైజాగ్ చేస్తూ నాయి బ్రాహ్మణులను రోజువారీ కూలీలుగా వారి సెలూన్లలో పనికి పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని తప్పికొట్టేందుకు నాయిబ్రాహ్మణులంతా ఐఖ్యంగా పోరాటాలు చేయాలన్నారు. మరో ప్రక్క నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా ఐఖ్యపోరాటాలు నిర్వహించాలన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే కార్పోరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్‌ను ఎంపిక చేయడంతో పాటు జిల్లాకు ఒక డైరెక్టర్ చొప్పున నియమించాలని, రూ.200 కోట్ల నిధిని ప్రకటించాలని, విద్యుత్ బిల్లుల వేదింపులు ఆగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొమరవెల్లి రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సదానందం, నాగేశ్వరరావు, లక్ష్మ ణ్, రవీంధర్, నర్సింహారావు, దుర్గయ్య, వెంకటేశ్వరరావు, మణికుమార్, వెంకన్న శంకర్, శాంతారావు, వినోద్, వెంకట్రావు, శ్రీరాములు, ఉదయ్ పాల్గొన్నారు.

# అంతరాయం లేని విద్యుత్ సరఫరా

(మొదటిపేజీ తరువాయి)





3.5కిమీ 33 కెవిలైన్, 17.3కిలోమీటర్ల 11 కెవి లైన్, 15 కిలో మీటర్లు ఎల్‌టి లైన్ భూగర్భంలో వేడయం జరుగుతుందని తెలిపారు. మధిర సబ్‌స్టేషన్ నుంచి ఆత్కూరు రింగ్ రోడ్డు, విజయవాడ రోడ్డులోని హెచ్‌పి గ్యాస్ గౌడోన్‌కు రెండు వైపులా, వైయస్సార్ విగ్రహం నుండి అంబారుపేట చెరువు వరకు ప్రస్తుత 11కెవి ఓవర్ హెడ్ లైన్లను భూగర్భంలో మార్చేందుకు ప్రతిపాదించామని, నందిగామ బైపాస్‌రోడ్డు హెచ్‌పి పెట్రోల్ బంక్ నుండి డంప్ యార్డ్ వరకు భూగర్భ విద్యుత్ లైన్ పనులు ప్రతిపాదించామని అన్నారు. భూగర్భ విద్యుత్ లైన్లు వేయడం వల్ల మధిర పట్టణంలో వైర్లు వేలాడకుండా అందంగా కనపడుతుందని, కాలుష్యం, విద్యుత్ ప్రమాదాలు తగ్గుతాయని, రోడ్ల పక్కన మంచి చెట్లు పెంచుకోవచ్చునని అన్నారు. భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని ఆయన తెలిపారు. విద్యుత్ అంబులెన్స్‌లను ట్రాన్స్ ఫార్మర్‌తో సహా అసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్‌తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే హాజరుకావడం జరుగుతుందని తెలిపారు. ఇందిరాగిరి వికాసం కింద సోలార్ పంప్ సెట్ల ద్వారా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ పెంపు లక్ష్యంగా ప్రత్యేక పాలసీ తీసుకుని వచ్చామని, మహిళా సంఘాలతో రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడిసిఎల్ సిఎండి వరుణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, రాష్ట్ర హస్తకళల సంస్థ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎన్పీడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసాచారి, ఆర్అండ్‌బి ఇఇ తానేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దళారులు పాలవుతున్న ధాన్యం..!


**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఖరీఫ్ సీజన్ లో సాగుచేసిన వరి ధాన్యం దళారుల పాలవుతుంది. గత 15 రోజుల క్రితం ప్రారంభించిన వరి కోతలు ప్రతిరోజు, వర్షం బంగాళా ఖాతంలో వాయుగుండం కారణం గా మండలంలోని ఎర్రబోయినపల్లి ,జిడిపి పల్లి, వాచ్యనాయక్ తండ, లింగాల ,ముచ్చవరం, రఘునాథ్ గూడెం, చంద్రుపట్ల, కొర్లగూడెం, లక్ష్మీ పురం గ్రామాలలో వరి కోతలు గత కొన్ని రోజుల క్రితం ప్రారంభం కాగా వర్షాలు కారణంగా రైతులు భయభ్రాంతులకు గురై అక్కడికక్కడే కల్లాలలోనే రైతులు రూ. 1400కు మధ్య దళారులకు అమ్మేసుకుంటున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం భారీ వర్షాలు కారణంగా దళారులకు ముందు వేసిన వరి పంటల ధాన్యం దళారులు పాలవుతుంది. ధాన్యం ధర 23 89 కాగా బోనస్ 500 ఉన్నా కూడా ధాన్యం పాడవుతుందని భయపడి ఎక్కడికక్కడే కల్లాలలోనే దళారులకు అమ్మేసుకుంటున్నారు. క్వింటా ధర అధికంగా ఉన్న బోనస్ ఉన్న ధాన్యం పాడవుతుందని ఆందోళనలతో అమ్మేసుకుంటున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. కోసిన తర్వాత వారం రోజులు పాటు తూర్పార పట్టడం తేమ శాతం చెత్త చెదారం మట్టి లేకుండా లేకుండా ఆరబెట్టడం పలు జాగ్రత్తలు తీసుకున్న తర్వాత తీసుకునే సరికి వారం రోజులు పడుతుంది. కావున వదలని వానలు ఇబ్బందులు ఎందుకని కనుక ఒకేసారి ప్రైవేటు వ్యాపారులకు అమ్మేసుకుంటున్నారు. వ్యాపారులు నేరుగా కల్లాల వద్దకే వెళుతున్నారు. ఇదే అదునుగా వారిని రైతులు ఆశ్రయిస్తున్నారు. ఈ సమయంలో భారీ వర్షం సూచికలు, హెచ్చరికలు రావడంతో రైతులు భయమేసి అమ్మేసుకుంటున్నారు. ఈ సంవత్సరం 33 వేల 400 ఎకరాలలో వరి సాగు 18 వేల మంది రైతులు చేశారు. ఈ సంవత్సరం వరుస అధిక వర్షాలతో బోనస్, అధిక ధరలు లెక్కచేయకుండా ప్రైవేటు వ్యాపారుల చేతుల్లో పడ్డారు. ఎంత నష్టమైన పచ్చి వడ్లనే కష్టమైనా నష్టమైన ప్రైవేట్ వారికే ఈ వర్షాల వలన అమ్ముతున్నామని రైతులు తెలుపుతున్నారు.



# గైర్హాజరుపై ఎంపి సీరియస్

(మొదటిపేజీ తరువాయి)

ఆగకుండా తానే సమావేశం నుంచి బయటకు వెళ్లారు. ఈ ఘటన మంగళవారం ఖమ్మంలో చోటు చేసుకుంది. జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఎంపి అధ్యక్షతన ఈ సమావేశం రెండు గంటలకు ఖమ్మం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరగాల్సి ఉంది. ఎంపి రామసహాయ రఘురాంరెడ్డి హాజరైన జిల్లాకు సంబంధించిన ఎంఎల్‌ఏలు ఎవరు హాజరు కాలేదు. కలెక్టర్ కూడా హాజరు కాకపోవడంతో సమాచారం ఉండి కూడా ఎందుకు హాజరు కాలేదని ఎంపి ప్రశ్నించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు లేకుండా దిశ సమావేశం ఏమిటంటూ ఎంపి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జెసి శ్రీనివాసరెడ్డి మాత్రమే ఉన్నతాధికారుల నుంచి హాజరు కాగా సమావేశం నుంచి రఘురాంరెడ్డి బయటకు వెళ్లారు. ఇది ఖమ్మం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైంది. గత కొంత కాలంగా జిల్లాలోని అధికారుల తీరు కొంత మేర చర్చనీయాంశమవుతుంది. ముగ్గురు మంత్రులు ఉండటం ముగ్గురు వేర్వేరు ప్రాంతాల్లో ఒకే రోజు పర్యటనలు పెట్టుకోవడం కారణంగానే అధికారులు ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. మంగళవారం కూడా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన మధిరలో ఉండటం పలు ప్రాజెక్టులకు సంబంధించి శంకుస్థాపనలు ఉండడంతో జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు భట్టి పర్యటనలో పాల్గొన్నారు. అయితే భట్టి పర్యటన నేపథ్యంలో దిశ సమావేశాన్ని వాయిదా వేయకుండా నిర్వహించడం కూడా ఎంపి ఆగ్రహానికి కారణమై ఉండవచ్చునని భావిస్తున్నారు.




# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని ఆర్.టి.సి డిపోలో సత్తుపల్లి అగ్నిమాపక శాఖ ఆద్వర్యంలో అగ్నిప్రమాదాల నివారణ పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల తదితరాల గురించి మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అదనపు అధికారి వై వెంకటేశ్వర రావు గ్యాస్ లీకైన సమయంలో, ప్రమాదాల్లో గాయపడినవారికి ప్రథమ చికిత్స, ఇళ్ళలోని వంట గ్యాస్ లీకైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు మంటలను అదుపులోకి తీసుకొచ్చే పరికరాలు, ఏ సమయంలో ఎలాంటి పరికరాలు ఉపయోగించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ఏదైనా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101 కి సమాచారం అందించాలన్నారు. అప్రమత్తతతోనే ప్రమాదాలను చాకచక్యంగా నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఊటుకూరు సునీత, అసిస్టెంట్ మేనేజర్ పీ విజయశ్రీ, ఎంఎఫ్ సిలివేరు సాహితీ, ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వాగు ఒడ్డు గుంపు గ్రామానికి సిసి రోడ్డు మంజూరు చేయాలి

**ప్రజాపక్షం/ములకలపల్లి:** పాత గంగారం వాగు ఒడ్డు గుంపు గ్రామానికి సిసి రోడ్డు వెంటనే మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని పాత గంగారం గ్రామంలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం బృందం సందర్శించి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలస ఆదివాసి గ్రామ ప్రజలకు సిసి రోడ్డు లేక స్థానిక గిరిజనులు వైద్యం నిమిత్తం ఆస్పత్రికి వెళ్ళాల్సి వస్తే జోలే కట్టుకొని రహదారి వరకు ఎత్తుకు రావాల్సి దుస్థితి దాపురించిందన్నారు. వలస ఆదివాసి ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నిమ్మల మధు, వర్షా శ్రీరాములు, వంజం రాజు, పొడియం దినేష్, మడకం మహేష్, లక్ష్మ ణ్, దేవి, పోడియం కిషోర్, రాకేష్, మడివి బండయ్య, తదితరులు పాల్గొన్నారు.



# నిరంతరం విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా స్థిరంగా ఉండేలా రైతులకు, పరిశ్రమలకు నిరంతరం విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో 33/11 కెవి నూతన విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి మంగళవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి, విద్యుత్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, నాయకులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరంతరంగా విద్యుత్ సరఫరా ఉండేలా రైతులకు నిరంతరం విద్యుత్ అందించేందుకు పరిశ్రమలు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. ఈ ఉప కేంద్రం నిర్మాణం పూర్తయిన తర్వాత పరిసర గ్రామాలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా లభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడిసిఎల్ చైర్మన్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, డివిజన్ ఇన్స్‌పెక్టర్లు బి.శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వర్లు, బద్రుపవార్, ప్రాజెక్టు డైరెక్టర్ వి.మోహన్‌రావు, డిఇ సాంబశివరావు, ఎడిఎ అనురాధ, ఆర్అండ్‌బి ఇఇ తానేశ్వర్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎంపిడిఓ పి.సురేందర్, ఎంపిఓ శ్రీలక్ష్మీ, ఆర్‌ఐలు రవికుమార్, జగదీష్, ఎసిడిపిఓ కృష్ణశ్రీ, ఎసిపి, సిఐ, స్థానిక ఎస్సై రమేష్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, చావా రామకృష్ణ, యరమల పూర్ణచంద్రారెడ్డి, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, ముల్పూరు శ్రీనివాసరావు, కడియం శ్రీనివాసరావు, అనుమోలు కృష్ణారావు, కంచర్ల వెంకటనర్సయ్య, గంటా తిరుపతమ్మ, గ్రామాల పార్టీల నాయకులు, మాజీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు 44 నామినేషన్లు దాఖలు





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో భాగంగా రెండవ రోజు 44 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి పిబి శ్రీరాములు తెలిపారు. రెండవ రోజు శనివారం అధ్యక్ష పదవికి రెండు, ప్రధాన కార్యదర్శి పదవికి ఒకటి, ఉపాధ్యక్ష పదవికి ఒకటి, సహాయ కార్యదర్శి పదవికి ఒకటి, కోశాధ్యక్షులు పదవికి ఒకటి, సెంట్రల్ ఈసి ఐదు, మిగిలిన శాఖలు కలిపి మొత్తం 44 నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల అధికారి తెలిపారు. నామినేషన్లకు రేపు తుది గడువు అని ఆయన తెలిపారు. కురువెళ్ల ప్రవీణ్ కుమార్ ప్యానెల్ నుంచి అధ్యక్షునిగా కురువెళ్ల ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుడవర్తి శ్రీనివాసరావు, కోశాధ్యక్షులుగా తుమూలూరి లక్ష్మి నర్సింహారావు లతో పాటు పలువురు ఈసి మెంబర్లు నామినేషన్లు దాఖలు చేశారు. చాంబర్ ఎన్నికల్లో ప్రధానంగా రెండు ప్యానెళ్లు పోటీ పడుతున్నాయి. కురువెళ్ల ప్రవీణ్‌కుమార్, మేళ్లచెరువు వెంకటేశ్వరరావు ప్యానెళ్లు పోటీ పడుతున్నాయి. అధ్యక్షునిగా పోటీ చేస్తున్న కురువెళ్ల ప్రవీణ్ కుమార్ ప్యానెల్ నుంచి ప్రధాన కార్యదర్శిగా గుడవర్తి శ్రీనివాసరావు, కోశాధికారిగా తుమూలూరి లక్ష్మి నర్సింహారావు పోటీ చేస్తుండగా మేళ్లచెరువు వెంకటేశ్వరరావు అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ప్యానెల్ నుంచి ప్రధాన కార్యదర్శిగా జివై నరేష్, కోశాధ్యక్షులుగా తల్లాడ రమేష్ పోటీ చేస్తున్నారు. రెండు ప్యానెళ్ల నుంచి సహాయ కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, ఈసి మెంబర్లుగా పలువురు పోటీ చేస్తున్నారు. వీటితో పాటు వివిధ శాఖలకు సంబంధించి పలువురు పోటీలో ఉన్నారు. ఈ ఎన్నికలు పత్తి శాఖ వర్సెస్ మిర్చి శాఖ ఎన్నికలుగా వ్యాపార వర్గాలు చర్చించుకుంటున్నారు.

# సిసిఐ కొనగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ మధిర :** సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మధిర డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజచంద్ర తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ పత్తి కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, కొనుగోలు కేంద్రానికి ఖచ్చితమైన 8 నుండి 12శాతం ఉన్న పత్తిని తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పత్తిని ఆరబెట్టుకోవాలని, కపాస్ కిసాన్ యాప్ నందు స్లాట్ బుక్ చేసుకుని నిర్దేశించి సమయానికి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయశాఖ ద్వారా పంట నమోదు చేయబడిన రైతుల వివరాలను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పొందుపర్చటం జరిగిందని, ఏమైనా ఫోన్ నెంబర్ తేడా ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారిని కలిసి సరి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి కె.సాయిదీక్షిత్ పాల్గొన్నారు.

# వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి

## ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కి సిపిఎం వినతి



**ప్రజాపక్షం/వైరా:** వైరాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రస్తుత పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని, పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కోసం వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌళిక వసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. మంగళవారం సిపిఎం వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక వైరా ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులు, అధ్యాపకులతో చర్చించి గుర్తించిన ప్రధానమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయింపు చేయించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిలా లకమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు తూము సుధాకర్, వైరా పట్టణ నాయకులు కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీలో ఉద్యోగాలకు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జర్మనీ దేశంలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగాల కోసం ఈనెల 30న ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రిషియన్ ట్రేడ్‌లో ఐటిఐ పూర్తి చేసి రెండేళ్ల అనుభవం ఉన్న 19 నుండి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈనెల 30న ఉదయం 10 గంటలకు ఖమ్మం ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్‌లో మోడల్ కెరీర్ సెంటర్‌లో టామ్‌కామ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌కు తమ సర్టిఫికెట్లతో హాజరు కావాలని శ్రీరామ్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వేతనం రూ. 2.60 లక్షల నుంచి రూ. 2.70 లక్షల వరకు ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నేరుగా ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌కు హాజరు కావాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి తెలిపారు.

# డిప్లొమా కోర్సులకు దరఖాస్తు గడువు పొడిగింపు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** డిప్లొమా కోర్సులకు దరఖాస్తు గడువు నవంబర్ 27 వరకు పొడిగించడం జరిగిందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల నందు డిప్లొమా ఇన్ ఆనస్థీషియా టెక్నీషియన్, డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ రెండు సంవత్సరాల వ్యవధి గల కోర్సులలో 30 చొప్పున సీట్లు ఉన్నాయని ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హులైన విద్యార్థుల్లో మొదటి ప్రాధాన్యత బైపిసి విద్యార్థులకు ఉంటుందని తర్వాత ఎంపిసి ఇతర విద్యార్థులకు తదుపరి ప్రాధాన్యతనిస్తామన్నారు. అభ్యర్థులు ముందుగా https://tspmb.telangana.gov.in నందు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫారం ప్రింట్ తీసుకుని అవసరమైన ధృవపత్రాలతో కలిపి నవంబర్ 27 సాయంత్రం ఐదు గంటల లోపు ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాల కోసం https://gmc.khammam.org వెబ్‌సైట్‌ను పరిశీలించాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** 2025 26 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తుల గడువు డిసెంబర్ 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖాధికారి మహ్మద్ ముజాహిద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో చదువుతున్న అర్హులైన మైనార్టీ విద్యార్థి, విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలలోని విద్యార్థిని, విద్యార్థులందరూ అర్హతలను బట్టి ఉపకార వేతనాలను https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్‌లో డిసెంబర్ 31లోపు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి తెలిపారు.

# నారాయణరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన భట్టి



**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి ఇటీవల మృతి చెందారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క ఎర్రుపాలెం మండల పర్యటనలో భాగంగా మంగళవారం వెంకటనారాయణరెడ్డి ఇంటికి వెళ్లి భార్య మాజీ సర్పంచ్ వేమిరెడ్డి చిలకమ్మను వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి ప్రకటించి వెంకటరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, నాయకులు అనుమోలు కృష్ణారావు, నాగిరెడ్డి, రాజీవ్‌గాంధీ, దేవరకొండ శ్రీను, మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు విరాళాల సేకరణ



**ప్రజాపక్షం/చింతకాని :** డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు చింతకాని మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే మండల సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ప్రణాళికను సిద్ధం చేశారు. గ్రామల్లో వాల్ రైటింగ్ తో పాటు శాఖ సమావేశాలు ఏర్పాటు చేస్తూ ప్రచారాన్ని ప్రారంభించారు. ముగింపు సభ ప్రచారంలో భాగంగా మంగళవారం చింతకాని మండలంలోని ప్రొద్దుటూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించడంతో పాటు విరాళాల సేకరణ చేస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ కు ప్రొద్దుటూరు గ్రామం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లిఖార్జున్, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, శాఖ కార్యదర్శి తుళ్లూరి శ్రీనివాసరావు, తూములూరి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలాలను పరిశీలించిన ఏఓ




**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని పెరిక సింగారం గ్రామంలో మంగళవారం వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతు ఎవరు పంట కోతలు చేపట్టరాదని, పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదని సూచించారు. వరి కోతలు మొదలవుతున్నందున కోతల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, త్వరలో ప్రారంభం కానున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి బర్త్‌డే వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంవీ, పాలెం, వరంగల్‌క్రాస్‌రోడ్డు, జలగంగగర్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌లను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుం బూరు దయాకర్‌రెడ్డి కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శీనన్నపై చూపించిన ఈ అభిమానం వెలకట్టలేనిదిన్నారు. పాలేరు ప్రజలకు ఆయన పెద్ద కొడుకుగా అండగా నిలుస్తున్నారన్నారు. ప్రజలిచ్చిన తోడ్పాటుతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పయనింపచేస్తున్నారన్నారు. వెంకగటగిరిలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరంను నిర్వహించారు. కార్యక్రమంలో ఖమ్మంరూరల్ మండలనాయకులు,అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు




**ప్రజాపక్షం/చింతకాని :** ఖమ్మం పొంగులేటి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుల్లో చింతకాని మండల నాయకులు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొని రకత దానం చేశారు. రక్తదానం చేసిన వారిలో చింతకాని సహకార సంఘం అధ్యక్షులు కొండపల్లి శేఖర్‌రెడ్డి, కేబుల్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు కన్నెబోయిన సీతారామయ్య, నాయకులు మందనపు శ్రీనివాస్, గోగుల శ్రీను, శీలం చైతన్య, కొల్లి ఉపేందర్ పాల్గొన్నారు.

**నాగులవంచలో మహిళలకు సరుకుల పంపిణీ..**

నాగులవంచలో జరిగిన వేడుకల్లో ఎల్లంపల్లి సతీష్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం మహిళలకు కిరాణ సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబటి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలలోని పాలేరు గ్రామంలో మంగళవారం రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పాలేరు గ్రామంలో పార్క్ ఎదురుగా ఉన్న చేపల మార్కెట్‌లో మహిళామణులందరూ కలిసి మంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళలు మాట్లాడుతూ శ్రీనన్న ఆరోగ్యంతో ఉండి ప్రజలందరికి మరిన్ని సేవలు అందించాలని కోరుకున్నారు.

## సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** మండల పర్యటనకు వచ్చిన అశ్వారావుపేట ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణకి మండలంలో ఉన్న పలు సమస్యలతో కూడిన వినతి పత్రం సిపిఐ నాయకులు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అంతర్గత రోడ్ల పరిస్థితులపై, సీతాయిగూడెం గ్రామంలో మూడు వీధులకు కొత్త కరెంట్ లైన్, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు. గ్రామాన్ని దత్తత తీసుకుని అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విన్నవించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొర్రా కేశవరావు, సిపిఐ నాయకులు కనకం ఆంజనేయులు, గంగుల మాలయ్య, పామర్తి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల కుట్ర భగ్నం

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పోలీసులే లక్ష్యంగా మావోయిస్టులు తలపెట్టిన కుట్ర భగ్నమైంది. దీంతో సిఆర్‌పిఎఫ్ జవాన్లు తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. వివరాల ప్రకారం, సుక్మా జిల్లా పుల్బాగ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని మావోయిస్టుల కోసం సిఆర్‌పిఎఫ్ బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఆ దిశగా బాంబు డిటెక్టర్‌తో సోదాలు నిర్వహిస్తుంటగా 40 కేజీల ఐఇడి మందుపాతరను గుర్తించారు. దానిని చాకచక్యగా బయటకు తీసి బిఆర్‌పిఎఫ్ బాంబు స్క్వాడ్ నిపుణులు నిర్వీర్యం చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. ఆ ఐఇడి బాంబు పేలితే భారీ నష్టం వాటిల్లేదని పోలీసులు తెలుపుతున్నారు.

## ఉద్యాన పంటల పరిశీలన

**ప్రజాపక్షం/కూసుమంచి:** మండల పరిధిలో గల కూసుమంచి గ్రామం, గట్టు సింగారం గ్రామాలలో ఉద్యాన పంటలు అరటి, డ్రాగన్ ఫ్రూట్, ఆయిల్ పామ్ సాగుని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి ఎంవి మధుసూదన్ సందర్శించారు. ఈసందర్శనలో రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటల సాగు వివరాలను తెలుసుకున్నారు. అలాగే రైతులకు ఉద్యాన పంటల పట్ల గల ఆసక్తి, సాగు విధానంపై హర్షం వ్యక్తపరిచారు. ఈసందర్శనలో పాలేరు ఉద్యాన అధికారిని పి అపర్ణ, రైతులు గడ్డి సత్యనారాయణరెడ్డి, చినుమోలు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి తహసీల్దార్ బాధ్యత రహితంగా గ్రీవెన్స్ సెల్ నిర్వహణ

**-నీటిపారుదల, హార్టికల్చర్, ఆర్అండ్‌బి అధికారుల డుమ్మా**



**ప్రజాపక్షం/కూసుమంచి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలని కృతనిశ్చయంతో ఏర్పాటు చేసి గ్రీవెన్స్ సెల్(ఫిర్యాదుల స్వీకరణ)రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందుతూ ప్రజల వద్దకు ప్రభుత్వం అందుబాటులో ఉంటూ అతి సామాన్యుడు సైతం సోమవారం నాడు తమ బాధలను అధికారుల ద్వారా తీర్చుకుంటున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉంది. కూసుమంచి మండలంలో మాత్ర ఇటువంటి ఉన్నతమైన ఫిర్యాదుల కార్యక్రమం నిర్లక్ష్యానికి బాధ్యతరహితానికి గురౌవుతుందని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదు. సోమవారం నాడు కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం ఉదయం 10:30గంటలకు ప్రారంభం కాగా ఈ గ్రీవెన్స్ సెల్‌కు అధికారులు అప్పుడప్పుడు మధ్య మధ్యలో వస్తూ సంతకాలు పెడుతూ బయటికి వెళ్తూ టైం పాస్ చేస్తున్న తీరు ఒకటైతే. ఈ గ్రీవెన్స్ సెల్ నే బాధ్యతాయుంతంగా నిర్వహించాల్సిన కూసుమంచి తహసీల్దార్ రవికుమార్ పలువురు అధికారులు గ్రీవెన్స్ సెల్‌కు హాజరై కూర్చొని ఉండగా తను బయటకు వెళ్ళిపోవడంతో హాజరైన అధికారులందరూ ఒక రకంగా అసహనానికి గురయ్యారు. మధ్యాహ్నం మూడున్నర గంటలకు కార్యాలయానికి వచ్చిన తహసీల్దార్ హాజరు రిజిస్టర్‌లో సంతకం చేపట్టారు.

**డుమ్మా కొట్టిన అధికారులు...**

సోమవారం నాడు కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమానికి ఇరిగేషన్ అధికారులు ఏ ఒక్కరు రాకుండా డుమ్మా కొట్టగా హార్టికల్చర్ హెచ్ఓ కూడా ఈ గ్రీవెన్స్ హాజరు కాలేదు. ఇంకా ఆర్అండ్‌బి ఏఈ కూడా ఈ గ్రీవెన్స్ సెల్‌కు హాజరు కాలేదు. అధికారులను వివరణ కోరగా హార్టికల్చర్ అధికారి అపర్ణ మాట్లాడుతూ చెగోమ్మ నర్సరీలో పనులు ఉండటం వల్ల హాజరు కాలేదని తెలుపగా, ఆర్అండ్‌బి ఏఈ పృథ్వీరాజ్ తను నేలకొండపల్లిలో పూర్తి చార్జీ ఉండగా కూసుమంచికి ఇన్చార్జినని ఆయన సోమవారం నాడు మంత్రి క్యాంపు కార్యాలయానికి వెళ్లాను అని తెలిపారు. నీటిపారుదల డిఈ రత్నకుమారి నీ ఫోన్లో సంప్రదించుటకు ప్రయత్నించగా తన ఫోను మోగినప్పటికీ స్పందించలేదు. ప్రతి సోమవారం ఫిర్యాదుల స్వీకరణ పరిష్కారం అని చెప్పుకునే ప్రభుత్వ లక్ష్యానికి అధికారుల పని తీరుకు పొంతన లేకుండా ఉన్నది. మరి అధికారులు ఎవరి పనిలో వాళ్ళు ఉంటే ఫిర్యాదురులకు ఏ విధమైన పరిష్కారాలు జరుగుతాయో ఇంకా ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని అధికారుల పని విధానం నిరూపిస్తుంది.

**తహసీల్దార్ రవికుమార్ వివరణ...**

గ్రీవెన్స్ సెల్ నిర్వహింకుండా వెళ్లిన కూసుమంచి తహసీల్దార్ రవి కుమార్‌ని ప్రజాపక్షం విలేకరి వివరణ కోరగా తను మాట్లాడుతూ గ్రీవెన్స్ సెల్‌కు మా కార్యాలయం నుండి ఒకరికి బాధ్యత అప్ప జెప్పి వెళ్లాను అని నేను వెళ్ళింది కూడా ఓ రైతు భూమి సర్వేకి సంబంధించి వెళ్లానని ఇది కూడా నా బాధ్యత అన్నారు. మరి ఈ రోజు గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను తెలుపమని కోరగా నేను గ్రీవెన్స్‌లో లేను కాబట్టి ఏమి ఫిర్యాదులు వచ్చాయో నాకు కూడా తెలియదని చెప్పారు. ఇది ఇలా ఉండగా గ్రీవెన్స్ సెల్ సమయంలో తహసీల్దార్ కార్యాలయంలో ఉండి ఆ తర్వాత మిగతా పనులు ఏమైనా ఉంటే మధ్యాహ్నం సమయంలో చేసుకోవాలని కార్యాలయానికి వచ్చిన పలువురు తహసీల్దార్ చర్యను విమర్శిస్తున్నారు.

## స్వగ్రామం చేగొమ్మలో పర్యటించిన ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి

**-గ్రామస్తుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న ఎంపి**
**-ఘన స్వాగతం పలికిన సొంతూరు ప్రజలు**





**ప్రజాపక్షం/కూసుమంచి:** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి మంగళవారం తన స్వగ్రామమైన చేగొమ్మకు వెళ్లి గ్రామ పెద్దలు, వృద్ధులను పలకరించి, ఊరి ప్రజల యోగక్షేమాలు తెలుసుకుని...ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి నేనున్నానంటూ భరోసా నింపారు. సొంతూరి పర్యటనకు వచ్చిన ఎంపీకి గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. పెద్దాయన ఎలా ఎన్నావ్.. ఆరోగ్యం బాగుంటుందా..అంటూ పెద్దలతో మాట్లాడి.. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. తొలుత కాంగ్రెస్ నాయకులు బొలికొండ శ్రీను తండ్రి బొలికొండ వెంకన్న ఇటీవల చనిపోగా... వారి నివాసానికి వెళ్లి వెంకన్న చిత్రపటానికి నివాళులర్పించారు.

**ప్రభుత్వ పాఠశాలకు ఇచ్చిన తమ భవనం పరిశీలన....**

చేగొమ్మ గ్రామంలో దశాబ్దాల కిందట ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన స్వగృహాన్ని ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి పరిశీలించారు. తరగతి గదులను, నిరుపయోగంగా ఉన్నపై అంతస్తును పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేయిస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్‌రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, చేగమ్మ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రాధాకృష్ణతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొ న్నారు. ఇంకా ఈకార్యక్రమంలో నాయకులు కొండపర్తి సురేష్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి రూ.20 వేల విలువైన వస్తువులు వితరణ

**- చైర్మన్‌కు అందించిన దాతలు**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రూ.20 వేల విలువచేసే రెండు వస్తువులను ఇరువురు వ్యక్తులు మంగళవారం అందజేశారు. వివరాల ప్రకారం, జిల్లా గ్రందాలయంలో గ్రేడ్ 2 గ్రంధపాలకునిగా పనిచేసిన అమరేంద్ర కోటేశ్వరరావు రూ.5 వేల విలువ చేసే గ్లాస్ నోటీస్ బోర్డును, అదే విధంగా ఇదే గ్రంథాలయంలో చదువుకుని గ్రూప్ 2 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి సెక్రటరేటియట్ లో విధులు నిర్వహిస్తున్న భూక్య రమేష్ రూ.15 వేల విలువ చేసే బోర్డును చైర్మన్ వీరబాబు చేతులకు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రంధాల ఉద్యోగిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన అనంతరం కూడా గ్రంథాలయంపై ఉన్న మక్కువతో వితరణ చేయడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు వారి ధాతృత్వానికి నిదర్శనం అన్నారు. ఇవి పలువురుకి ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. అదే విధంగా ఇదే గ్రంథాలయంపై ఆధారపడి కష్టపడి చదువుకుని ఉద్యోగం సాధించిన రమేష్ తన వంతు సహకారాన్ని అందించడం గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఇరువురు వ్యక్తులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రంధపాలకురాలు గుమ్మడి మణిమృదుల, యూత్ కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్, విశ్రాంత ఉద్యోగి అమరేంద్ర కోటేశ్వరరావు, విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## మొంథా తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- రైతులు వరికోతలు వాయిదా వేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లా వ్యాప్తంగా మొంథా తుపాను ప్రభావంతో రాబోయే రెండు రోజుల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సూచించారు. జిల్లాలోని పల్లెలు, పట్టణాలు, నదీ పరివాహన ప్రాంతాల్లో నివశించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పల్లపు ప్రాంతాల్లో వర్షపునీరు వచ్చిచేరే అవకాశం ఉండటంతో ఆ ప్రాంత ప్రజలు మరింత అప్రమత్తతతో ఉండాలన్నారు. రహదారులు, వాగులు, చెరువులు, వంతెనలు దాటే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు అవసరమైనతే ఇళ్ల నుండి బయటకు రాకుండా ఉంటే మంచిదన్నారు. విద్యుత్ తీగలు తెగిపోయే ప్రమాదం ఉందని, చెట్లు నేలకూలే అవకాశం ఉందని, ఇలాంటి సందర్భాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ రంగంపై తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని, రైతులు తగిన జాగ్రత్తల్లో ఉండాలన్నారు. జిల్లాలో వరి కోతకు సిద్ధంగా ఉన్నందున రైతులు రాగల రెండుమూడ్రోజుల్లో కోతలను వాయిదా వేసుకోవాలన్నారు. ఇప్పటికే కోసిన పంటను సురక్షిత ప్రదేశాలకు తరలించి జాగ్రత్త చేసుకోవాలని, పంటలపై టార్పాలిన్లు వేసుకోవాలని తెలిపారు. పంట నిల్వకేంద్రాల వద్ద నీరు చేరకుండా మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో అసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య అన్నారు. మంగళవారం ఆళ్లపల్లి మండలంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, ఈ మహాసభకు కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు, అంతర్జాతీయ నాయకులు సుమారు 40దేశాల నుండి ఈ మీటింగ్‌లో పాల్గొంటున్నారని తెలిపారు. మండలం నుండి భారీగా కార్యకర్తలు కదలి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సభకు సంబంధించిన జన సమీకరణ, నిధి వసూళ్ల లక్ష్యాలను, అదే విధంగా సభ్యత్వ నమోదు, చేర్పింపు లక్ష్యాలను పరి పూర్తి చేయడంతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి జీప్ జాతా కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. ముగింపు ఉత్సవాల సందర్భంగా అన్ని మండల, గ్రామ కేంద్రాల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు కొమరం హన్మంతరావు, మండల కార్యదర్శి ఎస్‌కే రహీం, వజ్జ పగడయ్య, సహాయ కార్యదర్శులు, మండల నాయకులు రేసు సురేందర్, కసనబోయిన నరేష్, వగలబోయిన రమేష్, తాళ్లపల్లి సాయన్న, తాళ్లపల్లి రమేష్, సుతారి కాంతారావు, తాళ్లపల్లి శ్రీను, వినయ్, ప్రభాకర్, రామయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు




**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పుట్టిన రోజు కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ అధ్యక్షతన మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పిహెచ్‌సి నందు పేషెంట్లకు ఫలాలు, బ్రేడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తిని అని, చిన్న నుండి పెద్ద వయసు కలిగిన వ్యక్తులు కూడా ఆప్యాయంగా అన్నా అని పిలుపించుకునే మంచి మనసున్న వ్యక్తిగా, రాష్ట్రంలో తనకుంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడు అని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు చొరవతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి పేద వారికి గృహాల మంజూరు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, మండల సీనియర్ నాయకులు ఎండి అతహర్, మండల సీనియర్ నాయకులు నరెడ్ల వెంకన్న, సిరినోముల శ్రీనివాసరావు, పాయం సత్యనారాయణ, గొగ్గల కాంతు, కరకపల్లి సుధాకర్, బుర్ర వెంకన్న, సుతారి కృష్ణ, తులం శ్రీను, బూరుగడ్డ నాగేష్, బూరుగడ్డ కృష్ణ, వగలబోయిన సతీష్, గోగుల సతీష్, కాంగ్రెస్ పార్టీ ఆళ్లపల్లి మండల యూత్ అధ్యక్షులు నులకతాటి శ్రీను, యువజన నాయకులు ఊళ్ళోజు భరత్ సాయి, సెల్ పాయింట్ ముప్పారపు రాము, మండలోజు ప్రశాంత్, నల్లమాస చంద్రబాబు, మంద సాయి, మంద సంపత్, శ్రీరామ్, సంపత్, వనపర్తి నానిరెడ్డి, మల్ల రాజు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## జననేత పొంగులేటి శ్రీనన్నకు జన్మదిన వేడుకలు

**-సీతంపేట శివాలయంలో ప్రత్యేక పూజలు**



**ప్రజాపక్షం/పినపాక:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఏడూళ్ళబయ్యారం క్రాస్ రోడ్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు. క్రాస్ రోడ్డు నుండి సీతంపేట శివాలయానికి భారీ బైక్ ర్యాలీగా వెళ్లి ప్రత్యేక పూజలు చేయించారు. ఈసందర్భంగా 60 కేజీల భారీ కేక్ కట్ చేసి ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు స్వీట్స్ పంచారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రధాత పొంగులేటి శ్రీనన్న నాయకత్వంలో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఉంటుందని, ఆయన అడుగు జాడల్లో నడుస్తామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడముల రవీందర్‌రెడ్డి, గంగిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ పోలిశెట్టి హరీష్, మాజీ సర్పంచులు తోలెం కళ్యాణి, కొర్సా కృష్ణంరాజు, వాగబోయిన చందర్‌రావు, వంకా నర్సింహారావు, నాయకులు కొమరం రాములు, సుంకర వెంకటరమణ, కస్తూరి లింగయ్య, మద్దెల సమ్మయ్య, బోడ రమేష్, సాగర్‌రెడ్డి, ఆరె నవీన్, కోడెం రామ్ మోహన్, మధు, మల్లయ్య, హేమంత్, సాగి సురేష్, కొప్పుల వీరాస్వామి, సతీష్ చారి, తాల్లూరి కాంతయ్య, వీరబాబు, కే బుచ్చిబాబు, మునిగల శేఖర్, గుట్టయ్య, తాటి సుజాత, విజయ, జంపయ్య, కళ్యాణం నాగేశ్వరరావు, గంజాయి చరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమంతో పాటు కేక్ కట్ చేసి సంబురాలను చేశారు. మండల నుండి కాంగ్రెస నాయకులు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు




**ప్రజాపక్షం/ములకలపల్లి :** ములకలపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్థానిక ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పేదల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. అనంతరం స్థానిక మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ జెడ్‌పిటిసి బత్తుల అంజి, కరుటూరి కృష్ణ, పేటేటి నరసింహారావు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇంకా ఎన్నెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని అన్నారు. రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గానికి అధికంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్‌రెడ్డి, జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, సారేపల్లి శేఖర్, నల్లమోతు రమణ, ఫజల్ బక్ష్, కిరణ్‌రెడ్డి, సంక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక బూర్గంపాడు మండల నాయకులు, యువజన శ్రేణుల సమన్వయంతో మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి నందు ఘనంగా నిర్వహించారు. అనంతరం సమీప హాస్పిటల్ నందు పేషంట్లకు ఫ్రూట్స్, బ్రెడ్స్, స్థానిక పంచాయితీ కార్యాలయం సిబ్బందికి భోజన ఏర్పాట్లను సమకూర్చి, పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల మాజీ సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి కుటుంబాన్ని పరామర్శించిన విజయ్‌గాంధీ



**ప్రజాపక్షం/బూర్గంపాడు :** మండల పరిధిలోని నాగినేనిప్రోలురెడ్డిపాలెం గ్రామానికి చెందిన గోలి బొబ్బిలి పెద్ద కుమారుడు గోలి నాగరాజు ఇటీవల గుండె పోటు కారణంగా ఆకస్మికంగా మృతి చెందారు. కాగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ జెడ్‌పిటిసి బట్టా విజయ్ గాంధీ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా బుధవారం జరగబోయే పెద్ద కర్మకు ఆర్థిక చేయూతను అందించారు. ఈకార్యక్రమంలో స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు యడమకంటి సుధాకర్‌రెడ్డి, హరీష్ యాదవ్, ఆదివాసీ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతోనే శాంతిభద్రతల పరిరక్షణ

## -ఓపెన్‌హౌస్‌లో సిపి సునిల్‌దత్



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ప్రజాసంక్షేమం, శాంతిభద్రతల సంరక్షణ, నేరాల నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో దోహదం చేస్తుందని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక సిటి అర్ముడ్ పోలీసు పెరెడె గ్రౌండ్‌లో అమరుల స్థూపం వద్ద నిర్వహించిన ఆన్‌లైన్ ఓపెన్ హౌస్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా పోలీసులు విధినిర్వహణలో వినియోగించే ఆయుధాలను ప్రదర్శించారు. ఫింగర్ ప్రింట్ యూనిట్, బాంబ్ డిస్పోజల్, నేరస్తులను గుర్తించేందుకు పోలీసు జాగిలాల పనితీరు, బ్రీత్‌ఎనలైజర్స్ తదితరాలపై అక్కడికి వచ్చిన విద్యార్థులకు అవగాహన కల్పించారు. హత్య, చోరీలు, మాదకద్రవ్యలు, బాంబులను గుర్తించడంలో జాగిలాల చేసే డాగ్ స్క్వాడ్ విన్యాసాలను వాటితో చేయించి చూపించారు. క్రమశిక్షణతో డాగ్ హ్యాండిలర్స్ ఆదేశాలను పాటించు తీరు విద్యార్థులను ఆకర్షించాయి. ఈ సందర్భంగా పోలీసు అధికారులు విద్యార్థులతో మమైకమై వారికి అమరవీరుల సంస్మరణదినం ఔనత్యాన్ని తెలియజేయటంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లూస్‌టీం, కమ్యూనికేషన్స్, డాగ్ స్వాడ్ విన్యాసాలు పనితీరును వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డిసిపి కుమారస్వామి, ఏసిపిలు నర్సయ్య, సుశీల్‌సింగ్, రిజర్వ్‌డ్ ఇన్‌స్పెక్టర్ కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, క్లూస్‌టీం ఇన్స్‌స్పెక్టర్ నరేష్, ఐటికోర్ టీం హేమనాథ్ పాల్గొన్నారు.

# సిపిఐ పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తి

## -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి



**ప్రజాపక్షం/ కొణిజర్ల :** పేదల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం వందేళ్ల పోరాటం నేటి తరాలకు స్ఫూర్తి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్ తెలిపారు. మంగళవారం చిన్న గోపతి గ్రామంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందు తర్వాత అనేక చారిత్రిక పోరాటాలను సిపిఐ నిర్వహించిందన్నారు. లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన ఘనత సిపిఐకి దక్కుతుందన్నారు. నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం పోరాటాలేనని పోరాట ప్రణాళికను రూపొందించుకుని మరింత ముందుకు సాగేందుకు ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని రమేష్ తెలిపారు. డిసెంబర్ 26న జరిగే చారిత్రిక సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంకటేశ్వర్లు, మండల నాయకులు శ్రీనివాసరావు, దేరంగుల లక్ష్మయ్య, నాగేశ్వరరావు, భద్రయ్య, పగడాల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు





**ప్రజాపక్షం/వైరా:** వైరాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ అభిమానులు, బొర్రా అభిమానులు వైరా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శాంతినగర్ నుండి వైరా రింగు రోడ్డు వరకు జరిగిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల కాంగ్రెస్ పాల్గొన్నారు. అనంతరం ఇండోర్ స్టేడియం సమీపంలో జరిగిన భారీ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ కేక్ కట్ చేసి బొర్రా రాజశేఖర్‌కు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలని అన్నారు. బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం అండగా ఉండే పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొళ్ళ గంగారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేచర్ల సత్యం, ఆత్మ కమిటీ డైరెక్టర్ జాలాది రామకృష్ణ, ఫణితి సైదులు, దార్న రాజశేఖర్, వీరంశెట్టి సీతారాములు, మచ్చా బుజ్జి, కట్ల నాగరాజు, మిట్టపల్లి నాగి, మచ్చా రామారావు, జవ్వాజి నాగరాజు, గరిడేపల్లి కిషోర్, రేచర్ల వెంకటేష్, షేక్ రహీం, బిడికె.రత్నం, దొడ్డా పుల్లయ్య, గుగులోతు లక్ష్మీ బాయ్, చెరుకూరు కిరణ్, అన్వర్, హుస్సేన్, మోదుగు లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివ రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఆయన జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ముందుగా కొక్కిరేణి స్టేజి వద్ద నుండి మహిళల కోలాటంతో కార్యకర్తలు ఎంతో ఉత్సాహభరితంగా జై శీనన్న జై శ్రీనన్న అన్న నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ నిత్యం పేద ప్రజల శ్రేయస్సు కోసం పాలేరు అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అని, ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజాక్షేత్రంలో తనదైన శైలిలో పాత్ర పోషించి ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, మందడి ఇజ్రాయిల్, ఉన్నం రాజశేఖర్, బత్తుల రవికుమార్, తాటికొండ కిరణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము, జడల రమేష్, సిరిగద్దె ఉపేందర్, గుగ్గిళ్ళ అంబేద్కర్, షేక్.సైపుద్దీన్, గోళ్ల లింగయ్య, యువజన మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, మేకల సైదులు, వెన్నం సుధాకర్‌రెడ్డి, ముక్కపాటి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటి అధ్యాపకురాలు యోజనకు డాక్టరేట్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఈసిఈ విభాగాపు అధ్యాపకురాలు కె. యోజన తమిళనాడు అన్నమలై విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మంగళవారం తెలిపారు. డిప్ లెర్నింగ్ బెస్ట్ అప్రోచ్ ఫర్ క్లాసిఫికేషన్ అండ్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ అప్తల్‌మిక్ ఇమెజెస్ అనే అంశంపై డాక్టర్ ఎల్. ధిలైరాని పర్యవేక్షణలో యోజన చేసిన పరిశోధనకు గాను ఎలక్ట్రానిక్స్ అండ్ ఇనుస్ట్రుమెంటేషన్ విభాగం నుండి పట్టా పొందినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ప్రిన్సిపాల్ డా॥ రాజ్‌కుమార్ మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతరం విద్యార్థులని అత్యంత అనుభవం కలిగిన కె. యోజన డాక్టరేట్ పట్టా అందుకోవడం తమ కళాశాలకు, ఎలక్ట్రానిక్స్ విభాగానికి, విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా యోజనను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ మృతి పట్ల పువ్వాడ నివాళి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్‌ఏ తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం సత్యనారాయణ పార్థివ దేహాన్ని పువ్వాడ అజయ్‌కుమార్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరీశ్‌రావును కలిసి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సత్యనారాయణ మృతి వారి కుటుంబానికి తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# గండగలపాడులో గాలికుంటు వ్యాధి టీకాలు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం గండగలపాడు గ్రామంలో జరుగుతున్న ఉచిత గాలికుంట వ్యాధి నివారణ టీకాల కార్యక్రంలో భాగంగా జిల్లా పశువైద్యాధికారి బోడేపూడి శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో 11 తెల్ల జాతి పశువులు, 195 నల్ల జాతి పశువులకు టీకాలు వేయడం వేశారు. దీనిలో భాగంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ రాకేష్‌కుమార్ మాట్లాడుతూ ఈ గాలికుంట వ్యాధి సంకరజాతి పశువుల్లో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. వ్యాధి సోకిన పాడి పశువుల్లో పాల దిగుబడి గణనీయంగా తగ్గుతుంది. ఈ వ్యాధి ఎక్కువగా మార్చి, ఏప్రిల్, ఆగస్ట్, సెప్టెంబర్ మాసాల్లో వస్తుంది. లక్షణాలు నోరు, గిట్టలు బొబ్బలు వస్తాయి. జ్వరం తీవ్రత 104 డిగ్రీల నుంచి 106 డిగ్రీల వరకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విఎల్‌వో కె.కృష్ణకుమార్, జేవివో సురేష్, రామలింగస్వామి, ఎల్‌ఎస్‌ఏ రాము, చుక్కారావు, రవీందర్, విఏ.ప్రకాష్, అదేవిధంగా గోపాలమిత్రలు కృష్ణప్రభాకర్, నరేష్, వెంకయ్య పాల్గొన్నారు.

# మెప్మా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు పుల్లయ్య బంజర శివాలయం ప్రాంగణంలో మంగళవారం శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం కల్లూరు మండలం కు బోనస్ 21 కోట్లు రైతులకు వారి ఖాతాలో జమ అయినట్లు, అదే విధంగా పెండింగ్ బోనస్ కూడా త్వరలో వస్తాయని పంటలపై రసాయనాలు విరివిగా వాడవద్దని, రసాయనాలు పంటలపై వాడటం వలన వ్యాధులు వస్తాయని, కనుక ప్రతి రైతు రసాయనాలు లేని పంటలను పండించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ, పసుమర్తి చందర్రావు, వ్యవసాయ శాఖ అధికారిని రూప, మెప్మా డీఎంసీ సుజాత, సిడిపిఓ నిర్మల జ్యోతి, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు రామలక్ష్మి, శివ నాగలక్ష్మి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణ పరిధిలోని ద్వారకాపురి కాలనీ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర రెవె న్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీనివాసరెడ్డి జన్మదిన కేక్ ను పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కట్, చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, మందపాటి ముత్తారెడ్డి, పింగుల సామ్యూల్ , కంటే అప్పారావు, టోపీ శ్రీను, రామ్మోహన్ రెడ్డి, సుఖభోగి రాము, జీవన్, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసిలో చేరిన సింగరేణి కార్మికులు

**ప్రజాపక్షం/మణుగూరుః** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) ఆధ్వర్యంలో మంగళవారం ఫిట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ వై రాంగోపాల్ మాట్లాడుతూ 83 సంవత్సరాల పోరాటాల చరిత్రగల ఏఐటియుసి సింగరేణి గని కార్మికుల గుండె చప్పుడు అని అన్నారు. అనేక పోరాటాలు, ఉద్యమాల ద్వారా సింగరేణి సంస్థ లో అనేక హక్కులు కార్మికులకు సాధించిపెట్టిందని అన్నారు. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘంగా గెలిచినప్పటి నుండి అనేక సమస్యలపై యాజమాన్యంతో స్ట్రక్చర్ సమావేశాలలో చర్చించడం జరిగిందని ఈపి ఆపరేటర్ల ప్రమోషన్లు, ఏరియాలో ఖాళీగా ఉన్నటువంటి వివిధ కేటగిరీల ఖాళీలు, హాస్పటల్ సమస్యలు, కంపెనీ క్వార్టర్లు, కార్మిక సంక్షేమం తదితర అనేక అంశాలపై చర్చించి యాజమాన్యాన్ని ఒప్పించడం జరిగిందని అన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి ఏఐటియుసి కట్టుబడి ఉందని మణుగూరు ఏరియాలో ఓసిటు డిప్ సైట్ బ్లాక్ సింగరేణికే కేటాయించాలని దీని ద్వారా మణుగూరు ఏరియా భవిష్యత్తు మరో 20 సంవత్సరాలు డోకా ఉండదని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ చేతుల్లోనే బొగ్గు పరిశ్రమ ఉండాలని ఏఐటియుసి పోరాటం చేస్తుందని అన్నారు. కొన్ని కార్మిక సంఘాలు పోరాటాలు చేతగాక ఏఐటియూసి యూనియన్ ని విమర్శిస్తున్నాయని వారికి కార్మికులే బుద్ధి చెప్పాలని అన్నారు. సింగరేణి సంస్థ రక్షణ, కార్మికుల హక్కుల పరిరక్షణ కొరకు ఏఐటీయూసీ రాజీలేని పోరాటం




చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పిట్ సెక్రటరీ శ్రీ సాయి ప్రకాష్ చారి ఆధ్వర్యంలో బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ వై రాంగోపాల్ పోలిపాక అభిలాష్, పాటి ప్రసాద్, సలీం లకు కండువాలు కప్పి యూనియన్ లోకి స్వాగతం పలకడం జరిగింది. సమావేశం అనంతరం కార్మికులను, కాంట్రాక్ట్ కార్మికులను, సర్వే డిపార్ట్మెంట్‌ను కలుసుకొని వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిందిగా కాలరీ మేనేజర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ మేకల ఈశ్వరరావు, ఆఫీస్ బేరర్ ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, సెంట్రల్ కమిటీ మెంబర్ కామ్రేడ్ దాట్ల సందీప్ కుమార్, ఫిట్ కార్యదర్శి సాయి ప్రకాష్ చారి, సుధాకర్, రవి, కోటేశ్వరరావు, వీఎంఆర్ రెడ్డి, శంకర్, రంజాన్, సాంబశివరావు, కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**- అన్న, రక్తదానం, మోటార్ సైకిల్ ర్యాలీ**





**ప్రజాపక్షం/భద్రాచలం :** రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక ఎంఎల్ఏ డా.తెల్లం వెంకటరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మంత్రికి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజల మనిషి, నేనున్నానంటూ అభయమిచ్చే పొంగిలేటి జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆయన కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం స్థానిక ఏరియా ఆస్పత్రిలో ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు ఆస్పత్రికి వచ్చే రోగులకు అన్నదానం చేశారు. అదే విధంగా గిరిజన అభ్యుదయ భవనంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ముందుగా కాంగ్రెస్ నాయకుడు నవాబ్ తొలిగా రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు యువకులు రక్తదానాన్ని చేశారు. అదే విధంగా పట్టణంలో భారీ ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీని ఎంఎల్ఏ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏతో పాటు టిపిసిసి సభ్యులు నాగసీతారాములు, కాంగ్రెస్ నాయకులు బుడగం శ్రీనివాస్, మహ్మద్ జిందా, భీమవరపు వెంకటరెడ్డి, రమాకాంత్, శ్రీను, ఎల్ వెంకటేశ్వర్లు, తిరుపతి, కృష్ణ, కొండిశెట్టి కృష్ణ, చిట్టిబాబు, రాము, ప్రసన్న, డా. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు పట్ల అప్రమతంగా ఉండాలి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** సీజనల్ వ్యాధులు పట్ల అప్రమతంగా ఉండాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం భవిత కేంద్రాలను మంగళవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్ల కు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాల నేపధ్యంలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు



రాకుండా పంచాయతీ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధం పట్ల ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేగర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పౌష్టికాహారం ను అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంప్



**ప్రజాపక్షం/మణుగూరుః** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మణుగూరు పరిధిలో గల వలస ఆదివాసి గిరిజన గ్రామమైన విప్పల గుంపు లో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించి, షుగర్, బీపీ పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. జ్వర పీడితుల నుండి రక్త నమూనాలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ రాంప్రసాద్, కృష్ణ, సుజాత, కౌసల్య, ఎంఎల్‌హెచ్‌పి, ప్రియా భారతి, ఆశా కార్య కర్త పద్మ పాల్గొన్నారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేందర్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ యార్డ్ నుంచి మండల కేంద్రంలో ప్రధాన సెంటర్ లలో ర్యాలీ చేపట్టారు. అనంతరం పొట్టి



శ్రీరాముల సెంటర్ లో కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. మండలం లోని వివిధ గ్రామాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, భద్రయ్య, జెర్రిపోతుల అంజిని, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, గోబ్రియా, కడియాల నరేష్, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యానారాయణ, గుండా బ్రహ్మం, మైశా శంకర్, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/భద్రాచలం :** మొంథా తుపాను పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి నదీ పరివాహక ప్రాంత ప్రజానికం మరింత అప్రమత్తతతో ఉండటం అవసరమని, వాతావరణ శాఖ సూచించే సలహాలు, హెచ్చరికలు పాటించాలని అన్నారు. సాధ్యమైనంత వరకు బయటకు వెళ్లకుండా ఉండటమే ఉత్తమమని, ముఖ్యంగా కోస్తా అంధ్ర వైపు ప్రయాణాలు ఉంటే వాయిదా వేసుకోవాలన్నారు. వాగులు, వంకలు, నదులు దాటే ప్రాంతాల్లో పిల్లలు, పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండరాదని, బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున చెట్లు విరిగి పడటం, విద్యుత్ లైన్లు తెగిపడే ప్రమాదం ఉందని, ఇలాంటి ప్రాంతాల్లో ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలంతా జాగ్రత్తలు తీసుకుని సురక్షితంగా ఉండాలన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగం అత్యంత ప్రమాదం

**ప్రజాపక్షం/భద్రాచలం :**



మాదక ద్రవ్యాల వినియోగం అత్యంత ప్రమాదం అని ట్రైబల్ వెల్ఫేర్ రెషిడెన్షియల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ పద్మావతి అన్నారు. ఈ మేరకు ఆ కాలేజీలో మంగళవారం అవగాహన కార్యక్రమంతో పాటు విషయ అవగాహన రాత పరీక్ష పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం సమాజాన్ని, ప్రధానంగా యువతను నాశనం చేస్తోందని, అందరి భాగస్వామ్యంతో మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించ గలమన్నారు. ప్రతీ ఒక్కరూ చైతన్య వంతులై ఈ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన రాతపోటీ పరీక్షలో ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్న విద్యార్థినీలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి ఎడ్యుకేటర్ రవి, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/కామేపల్లి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య అన్నారు. మంగళవారం ఆయన మండలంలో పలు గ్రామాలలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని పొన్నెకల్లు గ్రామంలో పేదలకు నిర్మిస్తున్న ఇందిరమ్మ గృహ సముదాయాన్ని పరిశీలించారు. బర్లగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కొమ్మినేనిపల్లి రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరి





గిన పోషణ మాసోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల తల్లులకు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. అంతకు ముందు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకొని భారీ కేక్‌ను డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో కట్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం సొసైటీ ఛైర్మన్ డి హనుమంతరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, సిడిపిఓ దయామణి, ఎస్ఐ శ్రీకాంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కృష్ణకుమారి, లలితమ్మ, లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# పార్కింగ్ చేస్తుండగా కారు దగ్ధం

**ప్రజాపక్షం/దమ్మపేటః** మండల కేంద్రంలోని జనావాసాల మధ్య పార్కింగ్ చేస్తుండగా ఒకసారిగా మంటలు వ్యాపించి కారు దగ్ధం అయిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం జరిగింది. ఈ ఆకస్మిక ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. స్థానికులు వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని బాలాజీ నగర్ 4 వ రోడ్ లో టిఎస్ 28 8621 నంబర్ గల కారుని తన ఇంటి ముందు పార్కింగ్ చేసేందుకు వెళ్తుం



డగా ఇంజిన్ ముందు భాగం నుంచి ఒక్కసారిగా పొగలు వ్యాపించాయి. డ్రైవర్ అప్రమత్తం కావడంతో కారును ఆపి డ్రైవర్ కిందకు దిగాడు. అంతలోనే అందరూ చూస్తుండగానే మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా కారు మొత్తం మంటలు వ్యాపించడంతో కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదం జనావాసాలకు సమీపంలో జరగటంతో అందరూ షాక్ కు గురయ్యారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చే సమయానికి కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని ప్రజలు ఊపిరి పీల్చుకున్నరు. కారులో షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు.

# ఉత్తమ ఉద్యోగులకు క్యాష్ అవార్డులు

**ప్రజాపక్షం/సత్తుపల్లిః** పట్టణం లోని ఆర్.టి.సి డిపోలో 21 మంది ఉత్తమ ఉద్యోగులకు క్యాష్ అవార్డ్ లను మంగళవారం అందజేశారు. డిపోలో అత్యధిక ఈపికే తెచ్చిన కండక్టర్లు, కేఎంపిఎల్ తెచ్చిన డ్రైవర్లకు క్యాష్ అవా



ర్డులతో పాటు ప్రశంశా పత్రాలను ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు తో కలిసి ఆర్టీసీ డీఎం ఊటుకూరి సునీత అందజేశారు. ఈ సందర్భంగా డీపో మేనేజర్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి అత్యధిక ఈపీకే తో పాటు కేఎంపీఎల్ తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పీ విజయశ్రీ, ఎంఎఫ్ ఎస్ సాహితీ, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**- డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క**



**ప్రజాపక్షం/మధిర :** విద్యారంగంలో దేశానికే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సిఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించారని, వారి అంచనాలకు అనుగుణంగా ఆర్థికశాఖలో ప్రణాళికలు చేసుకుని ముందుకుపోతామని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన మధిర క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అనంతరం మీడియాతో మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉన్నతస్థాయి అధికార బృందం అంతా క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్ష నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంత యువత పోటీ పరీక్షల కోసం హైద్రాబాద్‌కు వెళ్లి ప్రత్యేకంగా రూములు తీసుకుని భారీగా వెచ్చించి కోచింగులు తీసుకునే అవసరం లేకుండా నియోజకవర్గ కేంద్రాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారి కోసం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు కావాల్సిన పూర్తి మెటీరియల్‌తో పాటు డిజిటల్ లైబ్రరీ ఈ నాలెడ్స్ సెంటర్లలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దేశానికి ఆదర్శంగా రాష్ట్ర విద్యా వ్యవస్థలో గేమ్ చేంజర్‌గా నిలిచే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. మంజూరైన అన్ని పాఠశాలల్లో పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని పిల్లలు పౌష్టికాహారంతో ఇబ్బంది పడవద్దని ఉద్దేశంతో సిఎం రేవంత్‌రెడ్డి ఆలోచన మేరకు అకాడమిక్ ఇయర్ నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఆలోచనలో ఉన్నామని, ఆ మేరకు ఆర్థికశాఖ ప్రణాళికలు రుపొందిస్తున్నామని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలకు అవసరమైన అన్ని వసతులు కల్పించి ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం సిఎస్ఆర్ నిధులు ద్వారా స్థానికంగా అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిపైన సోలార్ పవర్ ఉత్పత్తి కోసం సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఈసమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితారానా, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యూకేషన్ నికోలస్, ఇంటర్మీడియేట్ ఎడ్యూకేషన్ సెక్రటరీ ఆదిత్య భాస్కర్, ఇడబ్ల్యుస్ ఎండి గణపతిరెడ్డి, ఎస్పీడిసిఎల్ సిఎండి వరణ్‌రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యాన్ని పెంచుకుని ఉపాధిని మెరుగుపరుచుకోవాలి


**- మోటార్ మెకానిక్ యూనియన్ సమావేశంలో పాషా**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** మోటారు రంగ మెకానికులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకుని ఉపాధిని మెరుగు పరుచుకోవాలని ఏఐటియూసి జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. స్థానిక శేషగిరి భవన్‌లో మంగళవారం జరిగిన ఏఐటియూసి అనుబంధ మోటార్ మెకానిక్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మెకానిక్ వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో మెకానిక్ రంగానికి చెందిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, పనిముట్లు కొనుగోలు చేసుకునేందుకు వంద శాతం సబ్సిడితో రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మెకానిక్ లంతా సమిష్టిగా ఉండి సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని సూచించారు. డిసెంబర్ 26న ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శత వసంత ఉత్సవాల ముగింపు సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. అనంతరం ఏఐటియూసి గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, జిల్లా సమితి సభ్యులు గెద్దాడు నగేష్, యూనియన్ నాయకులు ఎండి గౌస్, ఎస్‌కే అక్బర్, అన్వర్, కృష్ణ,, శ్రీనివాసరెడ్డి, రాజ్, తాజ్, రాము పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్..ఇన్ టైంలో సేఫ్..!

**-స్ట్రోక్స్‌కు నివారణే ప్రధానం**
**-నేడు వరల్డ్ స్ట్రోక్ డే**



**ప్రజాపక్షం/ఖమ్మం వైద్యవిభాగం:** కాలు చేయి చచ్చుపడితే పక్షవాతం అని పిలిచే సమస్య వస్తే కేవలం మంచానికి పరిమితమైపోవడమే అనే భావన ఒకప్పుడు ఉండేది. ఇప్పటికీ కొందరిలో ఉంది.న కానీ సమయానికి సరైన చికిత్స అందితే స్ట్రోక్ అని పిలిచే ఈ సమస్య నుంచి బాగుపడటం సాధ్యమే అని చెబుతున్నారు డాక్టర్లు. ఈ నెల(ఆక్టోబరు) 29న వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా బ్రెయిన్ స్ట్రోక్‌పై అవగాహన కోసం...మెదడును రక్షించుకోవడంలో టైమ్ చాలా కీలకం. స్ట్రోక్ వచ్చాక వైద్యం అందడంలో జరిగే ప్రతి నిమిషం జాప్యానికి కోటీ ఇరవై లక్షల న్యూరాన్లు నశించిపోతుంటాయి. అందుకే టైమ్ ఈజ్ బ్రెయిన్ అంటారు. అందుకే స్ట్రోక్ గురించి మరింత తెలుసుకోవడం అవసరం.

**-స్ట్రోక్‌లో రకాలు**

**ఇస్కిమిక్ స్ట్రోక్:** రక్తనాళాల్లో రక్తగడ్డకట్టడం వల్ల మెదడులో ఒక భాగానికి రక్తం అందక ఆ భాగం దెబ్బతినడాన్ని ఇస్కిమిక్ స్ట్రోక్ అంటారు.హేమరేజిక్ స్ట్రోక్: మెదడు లోపలి రక్తనాళాలు చిట్లడంతో మెదడులో రక్తస్రావం కావడం వల్ల వచ్చే స్ట్రోక్‌ను హేమరేజిక్ స్ట్రోక్ అంటారు.

**-ట్రాన్సియెంట్ ఇస్కిమిక్ అటాక్(టిఐఏ)...**

పక్షవాతం లక్షణాలు కనిపించాక అవి ఒకటి నుంచి రెండు గంటల లోపు తగ్గిపోయి బాధితుడు కోలుకుంటే దాన్ని ట్రాన్సియెంట్ ఇస్కిమిక్ అటాక్ అని పిలుస్తారు. అంటే పెద్ద భూకంపానికి ముందు చిన్న చిన్న ప్రకంపనల్లా ఒక పెద్ద స్ట్రోక్ రావడానికి ముందు సూచనలు ఇలాంటివి వస్తుంటాయి. ఒక వేళ చిన్న చిన్న లక్షణాలు కనిపించాక 24 గంటలు తర్వాత కూడా బాధితుడు వాటి ప్రభావం నుంచి బయటపడకపోతే అప్పుడు దాన్ని పూర్తిస్ట్రోక్‌గా పరిగణిస్తారు.

**-ఎవాల్వింగ్ స్ట్రోక్...**

కాళ్లూ చేతులు చచ్చుబడుతూ పూర్తిస్థాయి స్ట్రోక్ క్రమంగా రావడాన్ని ఎవాల్వింగ్ స్ట్రోక్ అంటారు. ఈ టిఐఏ, ఇవాల్వింగ్ స్ట్రోక్‌లను ముందుగానే గుర్తించి తగిన చికిత్స చేయిస్తే పూర్తిస్థాయి స్ట్రోక్ రాకుండా నివారించవచ్చు. అందుకే పైన పేర్కొన్న ఏదైనా లక్షణం లేదా కొన్ని లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను కలిసి చికిత్స చేయించుకొని భవిష్యత్తులో పక్షవాతం రాకుండా నివారించుకోవడం సాధ్యమే.

**-స్ట్రోక్‌కు కారణాలు**

నిజానికి బ్రెయిన్ స్ట్రోక్ అన్నది ఎవరికైనా రావచ్చుగానీ సాధారణంగా చాలామందిలో హైబిపీ, డయాబెటిస్, పొగతాడం, అతిగా మద్యం తాగే అలవాటు, సరైన వ్యాయామం లేకపోవడం, స్థూలకాయం, ఒత్తిడికి గురికావడం, రక్తంలో కొవ్వులు(కొలెస్ట్రాల్) ఎక్కువగా ఉండటం అనే అంశాలు స్ట్రోక్‌కు కారణమవుతాయి. అలాగే గుండె జబ్బులు, రక్తం గడ్డకట్టే స్వభావం ఎక్కువగా ఉండటమూ స్ట్రోక్‌కు కారణాలే.

## హార్ట్ స్ట్రోక్ మాదిరిగానే బ్రెయిన్ స్ట్రోక్ కేసులకు వైద్యం అందించాలి



హార్ట్ స్ట్రోక్ కేసులు మాదిరిగానే బ్రెయిన్ స్ట్రోక్ కేసులకు తక్షణమే వైద్యం అందించాలి. మొదటి నాలుగన్నర గంటల్లోపు హాస్పిటల్‌కు తీసుకువస్తే అది ఇస్కిమిక్ స్ట్రోక్ అయితే వాళ్లకు టిష్యూ ప్లాస్మినోజెన్ యాక్టివేటర్ అనే మందును రక్తనాళంలోకి ఇస్తారు. మొదటి ఆరు గంటలోపు హాస్పిటల్‌కు తీసుకువస్తే పెద్ద రక్తనాళాలలో అడ్డంకులు (క్లాట్స్) ఏర్పడి స్ట్రోక్ వచ్చిన వాళ్లలో స్టెంట్ ద్వారా క్లాట్స్‌ను తొలగించవచ్చు. ఇస్కిమిక్ స్ట్రోక్ వచ్చినవారు రక్తం పలుచబడటానికి వాడే మందులు జీవితాంతం వాడాల్సి ఉంటుంది. లేని పక్షంలో మళ్లీ స్ట్రోక్ రావచ్చు. హార్ట్ స్ట్రోక్ పేషంట్లను త్వరతగతిన ఎలా హాస్పటల్ తీసుకొని వస్తారో బ్రెయిన్ స్ట్రోక్ పేషంట్లను ఆసుపత్రికి చేర్చి వైద్యసేవలు అందించాలి.

**-డా. వెలుగు సందీప్ కుమార్ ఎండి డిఎం, న్యూరోఫిజిషియన్**
**సురభి హాస్పటల్, ఖమ్మం**

# ఆకస్మికంగా బస్తీ దవాఖాన తనిఖీ



**ప్రజాపక్షం/ఖమ్మం వైద్యవిభాగం:** ఖమ్మం అర్బన్ పరిధిలోని టపాలగూడెం బస్తీ దవాఖాన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ బి కళావతిబాయి మంగళవారం ఆకస్మీక తనిఖీ చేశారు. దవాఖానలో షేషంట్ ఓపి రిజిష్టర్‌తో పాటు ఇమ్యూనైజేషన్ రిజిష్టర్లను పరిశీలించారు. దవాఖానకు వచ్చిన రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫార్మసీ, ల్యాబ్ విభాగాలను తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యసేవలు అందించాలని, సమయపాలన పాటించాలని, సిబ్బంది చురుగ్గా ఉండాలని, హాస్పటల్ వాతవరణాన్ని ఆహ్లాదంగా ఉంచాలని, పేషంట్ల సేవల కోసమే మనం విధులు నిర్విర్తిస్తున్నామని, విధుల్లో నిర్లక్ష్యం పనికిరాదని, రిపోర్ట్లను ఆన్లైన్, ఆఫ్లైన్‌లో ఆలస్యం చేయకుండా పంపించాలని, మందులను సరైన విధంగా భద్రపరచాలని తెలిపారు. అనంతరం మల్లెమడుగు ఆమ్‌సెంటర్ సందర్శించి మెడికల్ ఆఫీసర్‌కు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# గురుకుల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



**ప్రజాపక్షం/పాల్వంచ :** రెసిడెన్సియల్ పాఠశాలలో చదువుకొనే ఓ బాలిక తరగతి గది తలుపులు మూసివేసి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం జరిగింది. స్థానిక నవభారత్‌లోని సాంఘిక సంక్షేమ రెసిడెన్సియల్ బాలికల పాఠశాల/కళాశాలలో ఓ విద్యార్థి తరగతి గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడటం కలకలం సృష్టించింది. ఉదయం ప్రార్థన చేసే సమయంలో పదవ తరగతి చదువుకొనుచున్న ఓ విద్యార్థి అకస్మాత్తుగా తరగతి గదిలోళ్ళింది. తలుపులు మూసివేసి ఉరివేసుకోవటాన్ని గమనించిన ఉపాధ్యాయులు వెంటనే గది తలుపులు బద్దలుకొట్టి విద్యార్థినిని కాపాడి హుటాహుటిన పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఇల్లందు:** ఇల్లందు ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయం నందు మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎంఎల్‌ఏ కోరం కనకయ్య దంపతులు పాల్గొని 50 కేజీల కేక్ కట్ చేసి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు యదలపల్లి అనసూర్య, దమ్మలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకలు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పులి సైదులు, దొడ్డ డేనియల్, మండల రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఏన్కూరు :** మండల కేంద్రమైన ఏన్కూరులో రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం p కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరారు. ముమ్ముందు పొంగులేటి ప్రజలకు ఎన్నో సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరామ్ నాయక్, నాయకులు మేడ ధర్మారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, భూక్య లాలునాయక్, భూక్య చందులాల్,పఠాన్ మజీద్ ఖాన్, మాలోత్ నరసింహారావు, భూక్య హరిలాల్, ఈఊరి సైదులు, స్వర్ణ ప్రహ్లాద రావు, నన్నేఖాన్, గిదిగిరి సత్యనారాయణ, మాదిని లెనిన్, నల్లమల శివకుమార్,వరశంకర్ ప్రసాద్, గాలిబ్ సాహెబ్, సురేష్, కట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డైవ్ కేసు కేసులో ఆరుగురికి జైలు శిక్ష

**ప్రజాపక్షం/దమ్మపేట:** దమ్మపేట కోర్టు జడ్జ్ భవాని దమ్మపేట పోలీస్ వారికి వాహన తనిఖీలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నందు దొరికిన వ్యక్తులలో ఆరుగురు వ్యక్తులకు మంగళవారం రెండు రోజులు జైలు శిక్ష, 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా దమ్మపేట మండల ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకొనబడతాయి అని తెలిపారు.

# మొంథా తుఫానుతో నిలిచిన పనులు

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గత రెండు రోజుల నుంచి మొంథా తుఫాను ఉరుములు, మెరుపులతో వర్షంతో ప్రభావంతో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం వలన వరి కోతలు దాన్యం అమ్మకాలు నిలిచిపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీనివలన కోతకు వచ్చిన వరి పొలాలు రైతులు ఆపేశారు. యంత్రాలు కూడా నిలుపుదల చేశారు. గత రెండు రోజుల నుంచి వ్యవసాయ పనులు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోసిన రైతులు ధాన్యమును కల్లాలు లోనే అమ్ముకుంటున్నారు. మండల పరిధిలోని లింగాల, చెన్నూరు, వాచ్య నాయక్ తండ , కల్లూరు జిడిపి పల్లి , చంద్రు పట్ల , రఘునాధగూడెం, ఎర్ర బోయినపల్లి తదితర గ్రామాలలో వ్యవసాయ పనులు పూర్తిగా నిలిచిపోయాయి. దీనివలన అన్నిటికీ అంతటికీ ఇబ్బంది అని రైతులు పేర్కొంటున్నారు.